ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 339 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 17 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## పాక్‌తో శాంతికి యత్నించినప్పుడల్లా
# ద్రోహం, విద్వేషాలనే చూశాం

**ట్రంప్‌నకు 'అమెరికా ఫస్ట్',**
**నాకు 'ఇండియా ఫస్ట్'**
**లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో పాడ్ కాస్ట్‌లో**
**భారత ప్రధాని మోదీ వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, మార్చి 16 (ప్రభాత ఉదయం):** పాకిస్తాన్‌తో శాంతి చర్చల కోసం భారత్ గౌరవపూర్వకంగా ప్రయత్నాలు చేసిన ప్రతిసారీ ద్రోహం, విద్వేషమే ప్రతిఫలంగా లభించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ఇరుదేశాలు కొత్త అధ్యాయాన్ని మొదలు పెట్టాలనే గొప్ప సంకల్పంతో 2014లో ప్రధానిగా ప్రమాణం చేసే వేళ నాటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని ఆయన గుర్తు చేసుకున్నారు. కనీసం ఇప్పటికైనా శాంతి మార్గాన్ని పాక్ ఎంచుకుంటుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన ప్రఖ్యాత యూట్యూబర్, ఏఐ శాస్త్రవేత్త లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో పాడ్ కాస్ట్‌లో భారత ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మూడు గంటల నిడివి కలిగిన ఈ సుదీర్ఘ పాడ్‌కాస్ట్ వీడియోను ఆదివారం ఫ్రిడ్‌మన్ విడుదల చేశారు.

**పాకిస్తానీలూ శాంతి కోసం ఎదురు చూస్తున్నారేమో!**

"బహుశా పాకిస్తాన్ ప్రజలు కూడా ..మిగతా 2లో

## లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం
# మూడేళ్లకే కూలేశ్వరం అయ్యింది



**రేవంత్ రెడ్డి**

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**
**మాజీ సీఎంపై కేసీఆర్‌పై విమర్శలు**

**హైదరాబాద్, మార్చి 16 (ప్రభాత ఉదయం):** గ్రూప్-1, 2, 3 పరీక్షలను సవ్యంగా నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే కృషి చేస్తున్నామని అన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను కేసీఆర్ దివాళా తీయించారని విమర్శించారు. ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రానికి కడియం అవసరం ఉందని చెప్పి పార్టీలోకి తీసుకొచ్చామని గుర్తు చేశారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం త్వరలోనే పూర్తి కానుందని తెలిపారు.

కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయి కూలేశ్వరం అయ్యింది : గత పదేళ్లలో రూ.1.81 లక్షల కోట్లను ప్రాజెక్టుల పేరు మీద కేసీఆర్ ఖర్చు పెట్టారని, ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలిపోయి కూలేశ్వరం అయ్యిందని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి నీళ్లు అందిస్తున్నాయని అన్నారు. శ్రీరామ్‌సాగర్, నాగార్జునసాగర్, కోయిల్‌సాగర్, ఇందిరాసాగర్ నిర్మించింది ఎవరని ప్రశ్నించారు.

**విధులకు వెళ్లకుంటే ఎవరికైనా జీతం వస్తుందా? :**

ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసకుంటున్న వ్యక్తి తన బాధ్యతలు నెరవేర్చటం ..మిగతా 2లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్..
# సేమ్ టు సేమ్

**బీఆర్ఎస్‌పై పదేండ్లకు వ్యతిరేకత వస్తే..**
**కాంగ్రెస్ పై ఏడాదికే వచ్చిందని కామెంట్**
**స్థానిక ఎన్నికల్లోపే రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు వస్తాడని వెల్లడి**



**వరంగల్/హనుమకొండ/జనగామ: మార్చి 16 (ప్రభాత ఉదయం):** బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్ మక్కీ టు మక్కీ.. సేమ్ టు సేమ్ ప్రభుత్వాలే. కేసీఆర్ కుటుంబమంతా ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నదని మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు బీఆర్ఎస్ బాటలోనే అప్పుల కుప్పలో నడుస్తున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా సమర్థవంతంగా అమలు చేయలేని దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పదేండ్లకు వ్యతిరేకత వస్తే, కాంగ్రెస్ సర్కార్ పై ఏడాదికే వచ్చింది" అని కామెంట్ చేశారు. బీఆర్ఎస్‌తో బీజేపీ కలిసిందని పనికిమాలినోళ్లే మాట్లాడుతున్నారు. గతంలో ఎవరితో ఎవరు కలిసి పనిచేశారో గుర్తు లేదా?" అని ప్రశ్నించారు. వరంగల్, నల్గొండ, ..మిగతా 2లో

## అమెరికాను వణికించిన
# భీకర తుపాను
**34 మంది మృతి**



**హైదరాబాద్, మార్చి 16 (ప్రభాత ఉదయం):** అగ్రరాజ్యం అమెరికాను భీకర తుపాను వణికించింది. పెద్దఎత్తున టోర్నడోలు విరుచుకుపడుతున్నాయి. బలమైన గాలుల కారణంగా అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి. ఈ తుపాను ధాటికి అమెరికా వ్యాప్తంగా 34 మంది ప్రాణాలు కోల్పోయారు. మిస్సౌరీలోని బేకర్స్‌ఫీల్డ్ ప్రాంతంలో టోర్నడో కారణంగా 12 మంది మృతిచెందినట్లు స్టేట్ హైవే పెట్రోల్ అధికారులు తెలిపారు. ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని ఇండిపెండెన్స్ కౌంటీలో ముగ్గురు మృత్యువాతపడ్డారు. ఎనిమిది కౌంటీల్లో 50 మందికిపైగా గాయపడినట్లు ఆర్కాన్సాస్ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 కౌంటీల్లో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు పేర్కొన్నారు. అనేక ఇళ్లు ధ్వంసమైనట్లు తెలిపారు. విద్యుత్ లైన్లు, చెట్లు కూలిపోయాయని ఆర్కాన్సాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ సేఫ్టీ ఒక ప్రకటనలో తెలిపింది. గవర్నర్ సారా హుకాబీ శాండర్స్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో తాను మాట్లాడానని, ప్రజల రక్షణకు చర్యలు తీసుకొంటామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. టెక్సాస్ పాన్‌హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో దుమ్ము తుపాను కారణంగా జరిగిన కారు ప్రమాదాల్లో ఏడుగురు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఇక మిసిసిపీలో ఆరుగురు మృతి చెందారు. అమెరికా వ్యాప్తంగా బలమైన గాలుల ప్రభావం వల్ల ..మిగతా 2లో

# సునీత విలియమ్స్ వచ్చేస్తోంది

**ISS క్రూ10 అనుసంధానం సక్సెస్!**
**ఐఎస్ఎస్‌తో అనుసంధానమైన క్రూ-10 మిషన్**
**నలుగురు వ్యోమగాములకు స్వాగతం పలికిన సునీత విలయమ్స్, బుచ్ విల్మోర్**



**న్యూఢిల్లీ, మార్చి 16 (ప్రభాత ఉదయం):** గత తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ త్వరలోనే భూమ్మీదకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. వారిని తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా-స్పేస్‌ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ-10 మిషన్ ఆదివారం ఐఎస్ఎస్‌తో విజయవంతంగా అనుసంధానమైంది. ఆదివారం ఉదయం 9:37 గంటలకు ఈ ప్రక్రియ జరిగినట్లు నాసా ..మిగతా 2లో

## డీకే అరుణ నివాసంలోకి
# చొరబడ్డ దుండగుడు

**భద్రత పెంచాలని ఎంపీ డిమాండ్**
**చేతులకు గ్లౌసులు, ముఖానికి మాస్కు ధరించి చొరబడిన దుండగుడు**
**ప్రభుత్వం భద్రత పెంచాలన్న డీకే అరుణ**



2

# కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందే




**అందుకే సభను వాకౌట్ చేశాం : హరీశ్‌రావు**
**అబద్ధాలకు రేవంత్‌రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శ**
**ఏకపక్షంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిను సస్పెండ్ చేశారని ధ్వజం**

హైదరాబాద్, మార్చి 16 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ 10 ఏళ్లు రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అలాంటి వ్యక్తిపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గతంలో ..మిగతా 2లో



### లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం

# మూడేళ్లకే కూలేశ్వరం అయ్యింది

మొదటి పేజీ తరువాయి...

లేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 15 నెలలుగా రూ.16 లక్షల జీతభత్యాలు తీసుకున్న వ్యక్తి అసెంబ్లీకి మాత్రం రావట్లేదని, ప్రజల సొమ్మును జీతభత్యాలుగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయటం లేదని, ఉద్యోగం చేయకుంటే, విధులకు వెళ్లకుంటే ఎవరికైనా జీతం వస్తుందా, తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించటం లేదని అని ప్రశ్నించారు.

జాతిపిత ఎలా అవుతారు?: ఈ ప్రభుత్వం వచ్చాకే వరంగల్‌కు ఎయిర్‌పోర్టు, కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్‌కు రింగ్‌రోడ్డు వచ్చాయని గుర్తు చేశారు. జయశంకర్ సర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా చేసింది ఈ ప్రభుత్వమేనని అన్నారు. మహిళలకు వెయ్యి బస్సులు ఇచ్చి ఆర్టీసీలో అద్దెలకు తీసుకున్నామని, మహిళల చేత వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయించామని తెలిపారు. తెలంగాణ కోసం సర్వం ధారపోసిన వాళ్లు తెలంగాణ జాతిపిత అవుతారని, ప్రజల సొమ్ము దోచుకుని ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న వాళ్లు జాతిపిత ఎలా అవుతారని ఎద్దేవా చేశారు. ప్రజల సొమ్ము దోచుకుని పేపర్, టీవీ ఛానెళ్లు పెట్టుకున్న వ్యక్తి జాతిపిత ఎలా అవుతారని ప్రశ్నించారు.

కేసీఆర్ పాపాలచిట్టాను విప్పుతాను : కేసీఆర్ చేసిన తప్పులకు ఒక్క ఏడాదిలోనే ఈ ప్రభుత్వం రూ.1.53 లక్షల కోట్లు వడ్డీలుగా కట్టిందని, ఏడాదిలోనే రూ.84 వేల కోట్లు వడ్డీలకు, రూ.64 వేల కోట్లు అసలు కింద చెల్లించామని అన్నారు. పదేళ్లు పాలించిన వ్యక్తి ఏడాదికే మమ్మల్ని దిగిపోమ్మని అంటున్నారని, ఐదేళ్ల కాలానికి ప్రజలు తీర్పు ఇచ్చి మమ్మల్ని పదవిలో కూర్చోబెట్టారని అన్నారు. కేసీఆర్ పాపాలచిట్టాను ముమ్ముందు కూడా విప్పుతానని వెల్లడించారు.

పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన : బహిరంగ సభకు ముందు స్టేషన్‌ఘన్‌పూర్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి, రూ.46కోట్లతో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి, రూ.26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్‌కు, రూ.38కోట్లతో పంచాయతీ రాజ్ బీటీ రోడ్ల నిర్మాణానికి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో రూ.5 కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణానికి, మారుమూల తండాలకు రోడ్లు, బంజారా భవన నిర్మాణానికి శంకుస్థాపన రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మహిళా శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులు, బ్యాంక్ లింకేజ్ లోన్‌లు సీఎం ప్రారంభించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో 5సబ్ స్టేషన్లు, డివిజన్ ఆఫీసు నిర్మాణానికి, 5వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్.. సేమ్ టు సేమ్

మొదటి పేజీ తరువాయి...

ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తరఫున గ్రేటర్ వరంగల్, జనగామలో కిషన్ రెడ్డి ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్‌లోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో మీడియాతో మాట్లాడారు. "దేశంలో ఏ ఒక్క సీఎం చేయని తరహాలో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారు. వారానికోసారి ఢిల్లీకి వెళ్లి అటెండెన్స్ వేయించుకుంటున్నారు. రాహుల్ గాంధీ డైరెక్షన్‌లో మోదీ, కేంద్రంపై విమర్శలు చేస్తున్నారు" అని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

**కేసీఆర్ ది దుబారా, దోపిడీ పాలన..**

మాజీ సీఎం కేసీఆర్‌ది దుబారా, దోపిడీ పాలన అని కిషన్ రెడ్డి విమర్శించారు. "కేసీఆర్ మిగులు బడ్జెట్‌రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిండు. ఇప్పుడున్న సీఎం రేవంత్.. ఆ అప్పులకు వడ్డీలు కట్టేందుకు కొత్త అప్పుల వేటలో పడ్డాడు" అని అన్నారు. రాష్ట్ర ఆదాయం, ఖర్చులను సరిగా అంచనా వేయకుండా.. ప్రజలను మరింత కష్టాల్లోకి నెడుతున్నారని మండిపడ్డారు.

తెలంగాణ అభివృద్ధిలో వెనుకబడినా, మద్యం అమ్మకాల్లో మాత్రం దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని కామెంట్ చేశారు. కాగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అప్పట్లో తాను కేవలం రెండుమూడు నెలల కోసమే వచ్చానని కిషన్‌రెడ్డి తెలిపారు. అనేక కారణాలతో కొత్త అధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడుతూ వస్తున్నదని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే రాష్ట్ర బీజేపీకి కొత్త అధ్యక్షుడు వస్తాడని వెల్లడించారు.

**బయ్యారం ఫ్యాక్టరీపై కేంద్రం ప్రకటన చేయలేదు..**

బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ఏనాడూ ప్రకటన చేయలేదని కిషన్ రెడ్డి తెలిపారు. "ఆ ఫ్యాక్టరీ పెట్టేచోట దొరికేది నాసిరకం ఐరన్ వోర్. ఫీజిబిలిటీ లేకున్నా ఫ్యాక్టరీ పెడితే, అది మూతపడ్తదని తెలిసి కూడా.. 2018లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ పేరుతో చంకలు గుద్దుకున్నారు. కేంద్ర అవసరం లేకుండానే రాష్ట్రం తరఫున తామే బయ్యారం ఫ్యాక్టరీ పెడ్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు" అని ఫైర్ అయ్యారు. ఫ్యాక్టరీ రావాలని తనకూ ఉన్నదని, అయితే ఫీజిబిలిటీ ముఖ్యమని, అందుకే ఐరన్ వోర్ క్వాలిటీపై పూర్తిస్థాయి నివేదిక అడిగానని చెప్పారు.

# సునీత విలియమ్స్ వచ్చేస్తోంది

మొదటి పేజీ తరువాయి...

వెల్లడించింది. మరోవైపు దీనికి సంబంధించిన ఓ వీడియోను స్పేస్‌ఎక్స్ విడుదల చేసింది.

**వ్యోమగాములకు స్వాగతం**

తాజాగా అక్కడికి వెళ్లిన నలుగురు వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానంలో పనిచేయనున్నారు. క్రూ డ్రాగన్ వ్యోమనౌక శనివారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) 4.33 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయాణం మొదలుపెట్టింది. క్రూ-10 మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ దీన్ని నింగిలోకి తీసుకెళ్లింది. ఇందులో అమెరికాకు చెందిన ఆన్ మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, జపాన్ వ్యోమగామి టకుయా ఒనిషి, రష్యాకు చెందిన కిరిల్ పెస్కోవ్‌లు ఉన్నారు. వీరందరూ ఆదివారం ఐఎస్ఎస్‌కు చేరుకొన్నారు. వీరికి సునీత, విల్మోర్ స్వాగతం పలికడం విశేషం.

**సాంకేతిక సమస్యలతో!**

2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. వాస్తవ ప్రణాళిక ప్రకారం వారిద్దరూ వారం రోజులకే భూమికి తిరిగి రావాల్సి ఉంది. కానీ స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీనితో వ్యోమగాములను తీసుకురాకుండానే అది భూమిని చేరుకుంది. దీంతో వారిద్దరూ ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఇప్పుడు క్రూ-10లో వీరు తిరిగి భూమిపైకి రానున్నారు.

### పాక్‌తో శాంతికి యత్నించినప్పుడల్లా

# ద్రోహం, విద్వేషాలనే చూశాం

మొదటి పేజీ తరువాయి...

శాంతి కోసం ఎదురు చూస్తుండొచ్చు. వాళ్లు కూడా అశాంతితో, ఉగ్రవాద చర్యలతో అలసిపోయి ఉంటారు. ఉగ్రవాదం వల్ల పాక్‌లో అమాయక పిల్లలు చనిపోతున్నారు. ఎంతోమంది ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి" అని మోదీ పేర్కొన్నారు. "సార్క్ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన సందర్భంలో అన్ని దేశాలతో పాటు పాక్‌ను కూడా మేం సాదరంగా ఆహ్వానించాం. నాటి భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చాలా హుందాగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. మా ఆహ్వానంతో ఆనాడు సార్క్ సదస్సుకు నవాజ్ షరీఫ్ హాజరయ్యారు. భారత్ విదేశాంగ విధానంలో మేం స్పష్టతను తీసుకొచ్చాం. మునుపెన్నడూ ఇలాంటి ప్రయత్నాలను ఎవరూ చేయలేదు. శాంతి, సౌభ్రాతృత్వాలకే మేం పెద్దపీట వేశాం. అయినా పాక్ వైపు నుంచి ఆశించిన ఫలితం మాకు రాలేదు" అని మోదీ చెప్పారు.

**విమర్శలను స్వీకరిస్తా!**

విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మవంటిదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాను విమర్శలను స్వాగతిస్తానని, అవి మరింత పదునుగా ఉండాలన్నారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధ పరిశోధకుడు లెక్స్‌ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ అనేక అంశాలపై మాట్లాడారు.


"నా శక్తి పేరులో లేదు. 140 కోట్ల మంది భారతీయుల మద్దతు, దేశ సంస్కృతి, వారసత్వంలోనే ఉంది. నేను ప్రపంచ నేతలతో చేయి కలిపినప్పుడు, అది మోదీ చేస్తున్నది కాదు. 140 కోట్ల మంది భారతీయులు చేస్తున్నట్లే. శాంతి గురించి మేం మాట్లాడినప్పుడు, ప్రపంచం మా మాట వింటుంది. ఎందుకంటే గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ జన్మించిన నేల ఇది" అని మోదీ అన్నారు.

**ట్రంప్‌నకు 'అమెరికా ఫస్ట్', నాకు 'ఇండియా ఫస్ట్'**

"రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్ అత్యంత అప్రమత్తతతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమెరికా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో ఉండగా హత్యాయత్నం జరిగినా, ట్రంప్ ఆత్మస్థైర్యం ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఆయన అంకితభావం అలాంటిది. ఇటీవలే అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు నేను ట్రంప్ ప్రభుత్వంలోని టీమ్‌ను కలిశాను. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబార్డ్, ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలతో భేటీ అయ్యాను. ట్రంప్ విజన్‌ను సాకారం చేయడంలో ఆ టీమ్ విజయవంతం అవుతుందని నేను భావిస్తున్నా" అని భారత ప్రధాని మోదీ చెప్పారు. "2019 సెప్టెంబరులో హ్యూస్టన్‌లో ఉన్న ఎన్ఆర్‌జీ స్టేడియంలో హౌడీ మోడీ కార్యక్రమం జరిగింది. అందులో నేను ప్రసంగిస్తుంటే, ఆడియన్స్‌లో కూర్చొని ట్రంప్ ఆసక్తిగా విన్నారు. అది ఆయన గొప్పతనం. ఆ క్షణాలు నాకు బాగా గుర్తున్నాయి" అని ఆయన గుర్తు చేసుకున్నారు. "ఆడియన్స్‌కు అభివాదం చేసేందుకు ఎన్ఆర్‌జీ స్టేడియంలో తిరుగుదామని నేను చెప్పగానే ట్రంప్ అంగీకరించారు. సెక్యూరిటీని తగ్గించుకొని మరీ నాతో కలిసి నడిచారు. నాపై ఆయనకు అంతటి విశ్వాసం ఉంది. ఇద్దరి బంధం అంత బలంగా ఉంది" అని మోదీ తెలిపారు. "అంతపెద్ద హత్యాయత్నం జరిగిన తర్వాత కూడా అమెరికా కోసమే ట్రంప్ పనిచేస్తున్నారు. ఆయనకు దేశమంటే అంత ప్రేమ. నేను కూడా ఇండియా ఫస్ట్ నినాదాన్ని నమ్ముతాను" అని భారత ప్రధాని చెప్పుకొచ్చారు.

**ఆర్ఎస్ఎస్ గ్రేట్**

'నేను జీవన విధానం, జీవన విలువల గురించి ఆర్ఎస్ఎస్‌లో నేర్చుకున్నాను. పరమార్థంతో కూడిన జీవితాన్ని పొందాను. ఆర్ఎస్ఎస్ సమావేశాలకు చిన్నపిల్లాడిలా హాజరవడం అంటే నాకెంతో ఇష్టం. దేశానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని నాకు సంఘ్ నేర్పింది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



**పేదరికం నుంచే అన్నీ నేర్చుకున్నా!**

"నా బాల్యం మొత్తం పేదరికంలోనే గడిచింది. నా తెల్ల బూట్లను మెరిపించేందుకు పాఠశాలలో వాడి పడేసిన సుద్ద ముక్కలను సేకరించి తెచ్చుకునేవాడిని. ఓ గొప్ప సత్కార్యం కోసం ఉన్నత శక్తి నన్ను ఇక్కడకు పంపించింది. నేను ఒంటరిని కాదు. నన్ను ఇక్కడికి పంపించిన వారే నాకు తోడుగా ఎల్లప్పుడూ ఉంటారు. మా నాన్న టీ దుకాణానికి వచ్చే వారిని చూసి నేనెంతో నేర్చుకున్నా. వాటినే నా ప్రజా జీవితంలో అమలు చేస్తున్నా' అని మోదీ అన్నారు.

**గోద్రా ఘటన భయంకరమైనది!**

'2002లో గుజరాత్ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో నేను శాసనసభలో కూర్చున్నాను. అదే రోజు గోద్రా ఘటన జరిగింది. అది భయంకరమైన ఘటన. ప్రజలను సజీవ దహనం చేశారు. మీరు ఒక్కసారి ఆ పరిస్థితిని ఊహించండి. 2002కు ముందు గుజరాత్‌లో 250 పెద్ద పెద్ద అల్లర్లు జరిగాయి. 1969లో జరిగిన అల్లర్లు ఏకంగా 6నెలలు వరకూ కొనసాగాయి. అప్పుడు మా ప్రత్యర్థులు అధికారంలో ఉన్నారు. వాళ్లు తప్పుడు ఆరోపణలతో నాపై కేసులు నమోదు చేశారు. కానీ, న్యాయవ్యవస్థ అన్ని ఘటనలపై రెండు, మూడు సార్లు సమగ్ర విచారణ చేసింది. నిందితులను శిక్షించింది. న్యాయవ్యవస్థ తన పని తాను చేసింది. ఇది అందరికీ తెలుసు' అని మోదీ పేర్కొన్నారు.

### డీకే అరుణ నివాసంలోకి

# చొరబడ్డ దుండగుడు

మొదటి పేజీ తరువాయి...

బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ నివాసంలోకి ఆగంతకుడు చొరబడిన ఘటన కలకలం రేపింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రోడ్ నంబర్ 56లో డీకే అరుణ నివాసం ఉంది. ఈరోజు తెల్లవారుజామున 3 గంటల సమయంలో దుండగుడు చేతులకు గ్లౌజులు వేసుకొని, ముఖానికి మాస్క్ ధరించి ఇంట్లోకి చొరబడ్డాడు. దాదాపు గంటన్నర పాటు ఇంట్లో తిరిగినట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. తెల్లవారు జామున 3గంటలకు ఇంట్లో శబ్దం వచ్చిందని కానీ, ఎవరూ కనిపించలేదని డీకే అరుణ డ్రైవర్ లక్ష్మణ్ తెలిపారు. ఉదయం కిచెన్‌లో పాదముద్రలు ఉండటంతో సీసీటీవీ ఫుటేజ్ చూడగా ఓ వ్యక్తి వంటగది వైపు కిటికీలో నుంచి వచ్చినట్టు కనిపించింది. మాస్క్, గ్లౌజులు వేసుకొని వచ్చాడని గుర్తించారు. ఆ సమయంలో డీకే అరుణ ఇంట్లో లేరు. మీటింగ్ కోసం నిన్న మహబూబ్‌నగర్ వెళ్లారు. ఆగంతకుడు గంటన్నర పాటు కిచెన్‌లో ఉన్నాడు. ఎంపీ గది వరకు వెళ్లాడు. ఇంట్లో ఎలాంటి వస్తువులు పోలేదు. ఈ ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశామని డ్రైవర్ లక్ష్మణ్ తెలిపారు. నిందితుడు గతంలో అదే ఇంట్లో వంటమనిషిగా పనిచేసిన అమిత్‌గా అనుమానిస్తున్నారు. అమిత్ బిహార్ వాసి. కొన్ని నెలల క్రితం అతడిని పనిలో నుంచి తీసివేశారు. ఈ మేరకు పోలీసులు నిందితుడి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డీకే అరుణ తెలిపారు. తనకు, తన కుటుంబానికి ప్రభుత్వం భద్రత పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో తన కుటుంబంపై జరిగిన దాడిని దృష్టిలో ఉంచుకొని, అన్ని అంశాలు పరిశీలించి తమ కుటుంబానికి భద్రత పెంచాలని ఆమె కోరారు. మరోవైపు ఈ ఘటనపై అరుణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఆరా తీశారు. పోలీస్ ఉన్నతాధికారులకు బండి సంజయ్ ఫోన్ చేసి డీకే అరుణకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరారు.

### కేసీఆర్‌కు సీఎం రేవంత్

# క్షమాపణలు చెప్పాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని కేసీఆర్ గౌరవించారనే విషయాన్ని హరీశ్ రావు గుర్తు చేశారు.

**సీఎం వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు**

కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను శనివారం శాసనసభలో రేవంత్‌రెడ్డి మార్చారని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఏకపక్షంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేశారన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచితమన్న కాంగ్రెస్ నేతలు, అధికారంలోకి వచ్చాక డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

**మోదీ ప్రసన్నం కోసమే**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.28 వేల కోట్ల రుణమాఫీ జరిగిందనీ, కాంగ్రెస్ మాత్రం రూ.18 వేల కోట్లు మాత్రమే చేసిందని హరీశ్‌రావు తెలిపారు. వీటి విషయంలో మధిర, కొడంగల్‌కు పోదామా అంటూ ప్రశ్నించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందంటే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. శనివారం సీఎం రేవంత్ ప్రసంగమంతా ప్రధాని మోదీ ప్రసన్నం కోసమేనని హరీశ్‌రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ముసుగు వేసుకున్న బీజేపీ వ్యక్తి రేవంత్ రెడ్డి అని శనివారం సభలో బయటపడిందని తీవ్రస్థాయిలో హరీశ్‌రావు ఆరోపించారు.

### మొసలి దాడి...

# వలస కూలీ మృతి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి16(ప్రభాత ఉదయం) గద్వాల మండలం గుర్రంగడ్డ వద్ద కృష్ణానదీ వద్ద మొసలిదాడి చేయగా ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ కు చెందిన మనీషా(21) అనే వ్యక్తి గద్వాల మండలం గుర్రంగడ్డ గ్రామంలో కృష్ణానదిలో బ్రిడ్జి నిర్మాణ పనులకు కూలీగా వచ్చాడు. ఉత్తర ప్రదేశ్ కు చెందిన కూలీలతో పాటు నదీ పక్కన క్యాంపులో నివసిస్తున్న ఆయన ఈనెల14న హోలీ పండుగ సందర్భంగా తన గ్రామస్తుల తో మద్యం సేవించాడు. తాగిన మైకంలో కృష్ణానదీ లో గల నీటిమడుగు దగ్గర ఫోన్ మాట్లాడుతుండగా అకస్మాత్తుగా నీటిమడుగు నుంచి ఓ మొసలి ఆయన ను మడుగులోకి లాక్కెళ్ళి చంపేసింది. ఆదివారం గుర్రంగడ్డ గ్రామానికి చెందిన ఓ రైతుకు మొసలి నోట్లో మృతదేహం కనిపించడంతో స్థానికుల సహాయంతో మృతుని నీటిలో నుండి బయటకు తీశారు. మృతుని బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### అమెరికాను వణికించిన

# భీకర తుపాను

మొదటి పేజీ తరువాయి...

అనేక ప్రాంతాల్లో మరణాలు సంభవించాయి. అంతేకాకుండా 100కి పైగా అడవుల్లో మంటలు చెలరేగినట్లు సమాచారం. శనివారం సంభవించిన టోర్నడోల కారణంగా తూర్పు లూసియానా, మిస్సిస్సిప్పి, అలబామా, పశ్చిమ జార్జియా, ఫ్లోరిడా పాన్‌హ్యాండిల్ ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. టోర్నడోలు మరిన్ని వచ్చే అవకాశం ఉందని, అందులో కొన్ని ప్రమాదకర స్థాయిలో ఉండవచ్చని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరికలు జారీ చేసింది. టెక్సాస్, కాన్సాస్, దక్షిణ అమెరికా రాష్ట్రాల్లో దీని ముప్పు ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

### గ్రూప్-1 అభ్యర్థుల సందేహాలను

# నివృత్తి చేయాలి: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, మార్చి 16 (ప్రభాత ఉదయం):** గ్రూప్-1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పేపర్ల మూల్యాకనంలో తెలుగు మీడియం విద్యార్థులకు అన్యాయం జరిగిందని అభ్యర్థులు తన దృష్టికి తెచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె వివరించారు. గ్రూప్-1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్‌కి మరొక హాల్‌టికెట్ నంబర్ కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో దాదాపు 13వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత 13వేల మందిని ఇన్వాలీడ్‌గా ప్రకటించిందో చెప్పాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను కలిసి చర్చించారు. తాము వ్యక్తపరుస్తున్న అనుమానాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.



# మానవత్వాన్ని చాటిచెప్పేదే రంజాన్ మాసం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న సయ్యద్ హిదాయతుల్లా షఫీ , సుజాత్ పటేల్ తదితరులు



నమాజులో పాల్గొన్న ముస్లిం సోదరులు



ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిమ్ సోదరులు

బుద్వేల్ మార్చి16(ప్రభాత ఉదయం) : రంజాన్ మాసంలో మంచిని ప్రేమించాలని, మానవత్వాన్ని చాటిచెప్పాలని, తోటి వారికి సహాయ పడాలని బోధిస్తారని, ప్రార్థనలు చేస్తారని గోల్డెన్ హెూమ్స్ ప్రాపర్టీస్ నిర్వాహకులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సుజాత్ పటేల్ లు అన్నారు. రంజాన్ ఉప వాస దీనాల సందర్బంగా రాజేంద్రనగర్ సర్కిల్ జనచైతన్య, గోల్డెన్ హైట్స్ కాలనీలలో ఉన్న జామా మసీదు ఘుడాబేగ్ లో అదివారం సాయంత్రం వివిధ సంస్థల సహకారంతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ మిందులో రెండు వేల మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. ముందుగా ఇఫ్తార్ వదిలి ప్రార్థనలు చేశారు. అనంతరం అందరు కలసి బోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏకేఆర్ గ్రూప్ కు చెందిన ఖాలేద్ సర్వర్, పిస్తా హౌజ్ నిర్వాహకులు మాజీద్ భాయ్, ఆహ్మద్ నగర్ కార్పోరేటర్ సర్ఫరాజ్ సిద్ధిఖీ, ఎన్ఎం కంపెనీ నిర్వాహకులు తౌఫికాఖాన్, ఎస్ వి ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వాహకులు నయ్యద్ ఖాజా వికారుద్దీన్, మజ్లిస్ నాయకులు మహ్మద్ ముర్తుజా అలీ లు మాట్లాడుతూ, రంజాన్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడానికి ప్రతి ముస్లీం ముదుకు రావాలన్నారు. పవిత్ర ఖురాన్ లో అల్లా బోదించిన భోదనలను ప్రతి ఇంట్లో చదువుతు వాటిని ఆచరించాలన్నారు. కార్యక్రమంలో ఫలక్ నుమ ఏసీపీ జావీద్, జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహర్ అలీ, కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్, ఎస్ కె కంప్యూటర్స్ కు చెందిన సయ్యద్ ఖలీల్, జర్నలిస్ట్ తాజ్ నజీర్, ముజాహిద్ సికిందర్ తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులు



వైద్య చికిత్స కోసం ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## రూ.75వేల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి16(ప్రభాత ఉదయం) గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పెద్దపాడు గ్రామానికి రాజు కు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.75 వేలు ఎల్ఓసి లెటర్ ను ఆదివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు విక్రమ సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య



మహ్మద్ అజీముద్దీన్


బుద్వేల్, మార్చి16(ప్రభాత ఉదయం) కుటుంబ సభ్యులందరు రంజాన్ ఉపవాసం విరమిస్తుండగా లోపలి గదిలోకి వెళ్లిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఈ విదం గా ఉన్నాయి... రాజేంద్రనగర్ సర్కిల్ సులేమాన్ నగర్ డివిజన్ మహామూద్ నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అజీముద్దీన్ (47) కార్పెంటర్ గా పనిచేస్తాడు. అతనికి భార్య, నలుగురు సంతానం ఉంది. ఆదివారం సాయంత్రం ఇంట్లో ఉన్న వారు రంజాన్ ఉపవాసం విడుస్తుండగా లోపలి గదిలోకి వెళ్లిన అజీముద్దీన్ ఇంటిపై కప్పుకు ఉన్న రాడ్ కు నల్లా పైపుతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అతని మరణానికి గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అం దుకున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిం చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం సరికాదు



అక్కెం రాఘవేందర్ యాదవ్

బుద్వేల్, మార్చి 16 (ప్రభాత ఉదయం): ఆరు గ్యారెం టీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాం గ్రెస్ నాయ కులు ప్రజల దృష్టి మళ్లించడానికే స్పీకర్ పట్ల అనుచితంగా మాట్లాడారు... ఇంకొకటి చెప్పి కాలం వెల్లదీస్తున్నారని మైలార్దేవుపల్లి బీఆర్ఎస్ నాయకుడు అక్కెం రాఘవేందర్ యాదవ్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తు న్నానన్నారు. అసెంబ్లీ కి సమీపంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బారీ విగ్రహాన్ని పెట్టింది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని గుర్తు చేశారు. దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ యే నని గుర్తు చేశారు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే అనవసరంగా రాద్ధాంతరం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.



స్వర్గీయ సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, జీఎం ఆర్

## చంద్రశేఖర్ రెడ్డికి నివాళి అర్పించిన ఎమ్మెల్యేలు

కొత్తకోట, మార్చి 16(ప్రభాత ఉదయం) జిల్లా సిడిసి (చెరుకు డెవలప్మెంట్ కమిటీ) అధ్యక్షులు పాపయ్యా గారి చంద్రశేఖర్ రెడ్డి దశదినకర్మకు ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొత్తకోటలో తన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## స్పీకర్‌ను అవమాన పరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం



బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ దిష్టి బొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

బుద్వేల్, మార్చి16(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల అనుచితంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ దిష్టిబొమ్మలను ఆదివారం కాంగ్రెస్ నాయకులు మైలార్ దేవుపల్లి శివాజీ చౌక్ వద్ద దహనం చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ ను ఏక వచనంతో సంబోదించడం మంచి పద్ధతి కాదన్నారు. దిష్టిబొమ్మ దహనం చేసిన వారిలో మైలార్దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ అద్యక్షుడు ఎన్. ధనుంజయ, టి. ప్రేంగౌడ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి, రాజేంద్రనగర్ బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ ఖాలేద్, నాయకులు లక్ష్మీరాజ్, ఎం. బాస్కర్ గౌడ్, బొల్ల వెంకటేశ్, గట్టయ్య, బాస శ్రీను, సుధాకర్, ఓం ప్రకాశ్, ఓబుల్ రెడ్డి, మధుకర్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి



గద్వాల టౌన్,మార్చి16(ప్రభాత ఉదయం) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం గద్వాల దౌదర్ పల్లి లోని బేడ బుడగ జంగాల కాలని నుండి ప్రజా సమస్యలపై సర్వేను ప్రారంభించారు. బుడగ జంగాల కాలనీలో స్తంభాలకు సర్వీస్ వైర్లు లేవని, కొన్ని విధులకు వీది దీపాలు లేవని, అంతర్గత సిసి రోడ్లు లేకపోవడం ప్రజలు ఇంకా గుడిసెలలోనే జీవనం సాగిస్తున్నారని వారసులకు రేషన్ కార్డులు లేకపోవడం వల్ల సంక్షేమ పథకాలకు అర్హత పొంద లేకపోతున్నామని వంటివి ప్రధాన సమస్యలుగా ఉ న్నాయన్నారు. ఇందిరమ్మ కాలనీలో గత వారం రోజుల నుండి మంచినీరు రావడం లేదన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వెనుక ఉన్న వీధులలో విధికి ఒక కులాయి మాత్రమే ఉందని, వచ్చే నీరు కూడా అపరిశుభ్రంగా వస్తున్నాయని అన్నారు. పిల్లిగుండ్ల వీధికి వెళ్లే దారిలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని అంతర్గత సిసి రోడ్లు వేయకపోవడంతో విపరీతమైన దుమ్ము ధూళి వల్ల చిన్నారులు మహిళలు తీవ్ర ఆనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. డ్రైనేజీ ల నిర్మాణం చేపట్టకపోవడం వల్ల మురుగు నీరు రోడ్డు పై నిలుస్తున్నదని దీని వల్ల దోమలు పెరిగి అనారోగ్యాల పాలవుతున్నామని తమ దృష్టికి తెచ్చారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారి యంత్రాంగం తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చచేశారు ఈ సర్వేలో చందు, తిమ్లా నాయక్, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని పూనం మాలకొండయ్య

అలంపూర్, మార్చి 16(ప్రభాత ఉదయం) శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రిటైర్డ్) పూనం మాల కొండయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆర్. పురెంధర్ కుమార్ ఆమెకు స్వాగతం పలికారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి16(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని జ్ఞానప్రభ హైస్కూల్ %డ% జూనియర్ కళాశాలలో 2004-05 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞాన ప్రభ కాలేజ్ యాజమాన్యం జి.రవీందర్ రెడ్డి, అప్సర్ పాష, ప్రిన్సిపల్ రవిశంకర్, అప్పటి ఉపాధ్యాయులు బుడ్డన్న, బీచు పల్లి, కళ్యాణి, లక్ష్మి, చంద్ర శేఖర్, హుస్సేన్, అఫ్రోజ్, లక్ష్మణ్, దిలీప్ దేశాయ్, అంపయ్య, అంజి, తులసి లను ఘనంగా సన్మానిం చారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి బృందం వెంకటేష్, పేపర్ నరసింహులు, ప్రతాప్ రెడ్డి, వీరాంజనేయులు, భారతి, సర్వేశ్వరి, సురేఖ, సుజాత, శ్రీలతలు పాల్గొన్నారు.



## కొత్తకోట పట్టణంలో ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు

కొత్తకోట, మార్చి 16(ప్రభాత ఉదయం) కోట పట్టణ కేంద్రంలో అమర జీవి పొట్టి శ్రీరాములు 123 వ జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమంలో కొత్తకోట ఆర్యవైశ్య పట్టణ, మండలానికి సంబంధించిన ఆర్యవైశ్య పెద్దలు, ప్రముఖులు, యువజన సంఘం సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక వాసులు, అందరం కలిసి ఐకమత్యంగా పొట్టి శ్రీరాములు పూలమాలలు సమర్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా భీమచంద్రకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంత రమణ మాట్లాడుతూ...ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు, పొట్టి శ్రీరాములు, ఆంధ్రులకు చిరస్మరణీయుడు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైనవాడు. ఆయన మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషిచేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు మహనీయుడని కొనియాడారు.



## శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం గర్భాలయ నిర్మాణానికి మొదటి ఇటుకను అందజేసిన శబరిమల దేవస్థానం

కొత్తకోట, మార్చి 16(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణం లో సర్వాంగ సుందరంగా అత్యంత ఎత్తైన అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ నిర్మిస్తున్న ఆలయ పనులు ఇటీవలే ప్రారంభమయ్యాయి .ఈ ఆలయ నిర్మాణం లో భాగంగా గర్భాలయ నిర్మాణానికి మొదటి ఇటుకను శబరిమల దేవస్థానం తరపున ఆలయ ప్రధాన తంత్రి కందరరు రాజీవరు , ప్రధాన అర్చకులు అరుణ్ కుమార్ నంబూద్రి గార్లు పంబా నదీ జలాలతో శు ద్ధిచేసి ఇటుకను గర్భాలయ ప్రాంగణం లో ఉంచి తాంత్రిక మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు శ్రీ ధూపం నాగరాజు గారికి అందజేశారు. ఆ ఇటుకతో పాటుగా అయ్యప్ప స్వామి వారిని అభిషేకించిన పంచామృతాలను పవిత్ర జలాలను కూడా అందజేసి అట్టి జలాలతో గర్భాలయం నిర్మాణం చేసే ఇటుకలను అభిషేఖించి ఇంటింటా పూజలు నిర్వహించి గర్భాలయ నిర్మాణం చేపట్టాలని ఆలయ నిర్మాణ పనులు త్వరితగతిన ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి అవుతాయని ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్రీ ధూపం నాగరాజు , పొగాకు రాఘవేంద్ర ప్రసాద్ , నారాయణ్ దాస్ విష్ణుమోహన చారి , ప్రముక మేకప్ మెన్ వేణు , గుడిబండ నాగిరెడ్డి , గన్నోజి వెంకటేష్ లు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు.



## డైట్ సోడాలతో ఆరోగ్యానికి ముప్పు

క్యాలరీలు తక్కువగా ఉండేందుకు డైట్ సోడాల్లో అస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి కృత్రిమ స్వీటెనర్లను వాడుతుంటారు. కార్బొనేటెడ్ బెవరేజెస్ అయిన డైట్ సోడాలు రెగ్యులర్ సోడాల కంటే మంచివని చెబుతున్నా వీటిని తరచూ తీసుకుంటే మాత్రం ఆరోగ్యానికి హాని చేస్తుంది. డైట్ సోడాలను క్రమం తప్పకుండా తీసుకుంటే పలు అనారోగ్య సమస్యలు వెంటాడతాయని తాజా పరిశోధన హెచ్చరించింది. క్యాలరీల వినియోగాన్ని నియంత్రించే శరీర సహజ సామర్థ్యాన్ని కృత్రిమ స్వీటెనర్లు దెబ్బతీస్తాయి. ప్రేవుల్లో బ్యాక్టీరియను మార్చేస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని ఏమార్చేస్తాయి. డైట్ సోడాలో ఉండే ఆర్టిఫిషియల్ స్వీటెనర్లతో ఆకలి పెరిగి తీపి పదార్థాలను అధికంగా తీసుకునేలా ప్రేరేపిస్తాయి. దీంతో శరీర బరువు పెరిగే ప్రమాదం ఉంది. డైట్ సోడాలకు ప్రత్యామ్నాయంగా మంచినీరు, హెర్బల్ టీలు, సహజమైన ఫ్లేవర్డ్ వాటర్ తీసుకుంటే మేలు. మరోవైపు డైట్ సోడాలతో టైప్ 2 డయాబెటిస్ ముప్పు పొంచి ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఇక డైట్ సోడాలతో ఆరోగ్యానికి ఎలాంటి హాని కలుగుతుందో పరిశీలిస్తే..

ఊబకాయం
మధుమేహ ముప్పు
హృద్రోగ ముప్పు
కిడ్నీ దెబ్బతినే అవకాశం
ఎముకల బలహీనం
దంత సమస్యలు
జీర్ణ సమస్యలు

# సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు



**ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ సూచిస్తున్నారు.**

ఇన్‌స్టాగ్రాంలో తన పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటారు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు. ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చెప్పారు. ఇక ప్రొబయాటిక్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు. వీటిలో సోడియం అధికంగా ఉండటంతో మితంగా తినడం మేలు. ఇక కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఇందులో ఉండే ఆరోగ్యకర కొవ్వులు, ఎంసీటీలు మంచివని పేర్కొన్నారు. ఇందులో పోషకాలు అధికంగా ఉన్నా క్యాలరీలు కూడా ఎక్కువే కావడంతో దీన్ని మితంగా తీసుకోవాలి. సమతులాహారంలో భాగంగా కొబ్బరిని పరిమిత మోతాదులో తీసుకుంటే చాలు. ఏ ఆహారం తీసుకున్నా అన్ని రకాల పోషకాలు ఉండేలా సమతులాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పుకొచ్చారు.


# కాలేయం చెడిపోతే కాటికి కాలు చాపినట్లే

హెపటైటిస్ ఇది వైరల్ ఇన్ఫెక్షన్ల వస్తుంది. చికిత్స చేకుండా వదిలేస్తు దీర్ఘకాలిక లివర్ డిసీజ్ కు దారి తీస్తుంది.. దీని బారిన నుంచి బయటపడాలంటే జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. హెపటైటిస్ అనేది వివిధ వైరస్‌లతో వచ్చే కాలేయ వ్యాధి. హైపటైటిస్ వైరస్‌లో A, B, C, D, ఈ అనే ఐదు ప్రధాన రకాలున్నాయి. ఈ వైరస్ సాధారణంగా కలుషిత ఆహారం, నీటి ద్వారా వ్యాపిస్తుంది. అయితే B, C, D మాత్రం ప్రధానంగా రక్తం, శరీర ద్రవాల ద్వారా వ్యాపిస్తాయి. హైపటైటిస్ లక్షణాలు తేలిపాటి నుంచి అలసట, వికారం, కామెర్లు, ముదురు మూత్రం, కడుపు నొప్పితో తీవ్రంగా ఉంటాయి. దీర్ఘకాలిక హెపటైటిస్ B, C కాలేయ క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు. హెపటైటిస్ A, B కోసం టీకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ టీకాల ద్వారా వ్యాధిని నివారించవచ్చు. హెపటైటిస్‌ను తగ్గించడానికి ముందస్తు రోగనిర్ధారణతోపాటు చికిత్స కీలకం. వీటితోపాటుగా యాంటీవైరల్ మందులు దీర్ఘకాలిక ఇన్‌ఫెక్షన్‌లతో బాధపడేవారికి మేలు చేస్తాయి. కాగా హెపటైటిస్ ప్రమాదాన్ని పెంచే జీవనశైలి అలవాట్లను గుర్తించి వాటికి దూరంగా ఉండటం చాలా ముఖ్యం. ఎలాంటి అలవాట్లు హైపటైటిస్ కారణం అవుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

హెపటైటిస్ ప్రమాదాన్ని పెంచే జీవనశైలి అలవాట్లు :

అసురక్షిత లైంగిక పద్ధతులు:

అసురక్షిత లైంగిక కార్యకలాపాలు హెపటైటిస్ B, C సంక్రమణకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ వైరస్ సోకిన శరీర ద్రవాలతో సంపర్కం ద్వారా వ్యాపిస్తాయి. ఒకరి కంటే ఎక్కువ మందితో లైంగికంగా పాల్గొన్నవారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.



**డ్రగ్స్ వాడకం:**

సూదులు లేదా ఇతర ఔషధ సామగ్రిని ఒక్క వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి ఇవ్వడం ద్వారా హెపటైటిస్ B, C హైపటైటిస్ ప్రసారానికి ప్రధాన మార్గమని చెప్పవచ్చు.

**టాటూ వేయడం:**

మనలో చాలా మంది విచ్చలవిడిగా టాటూలు వేసుకుంటుంటారు. వాటికి ఉపయోగించిన పరికరాలను సరిగ్గా శుభ్రం చేయక.. మరొకరికి వాడటం వల్ల హైపటైటిస్ B, C ఇన్ఫెక్షన్లకు గురయ్యే ప్రమాదం ఉంది.

**అపరిశుభ్రమైన ఆహారం, నీటి వినియోగం:**

హెపటైటిస్ A లేదా E వైరస్‌తో కలుషితమైన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంక్రమిస్తుంది. ముఖ్యంగా పారిశుద్ధ్యం సరిగా లేని ప్రాంతాల్లో ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

**పేలవమైన చేతి శుభ్రత :**

బాత్రూమ్‌ని ఉపయోగించిన తర్వాత లేదా భోజనం చేసే ముందు చేతులు సరిగ్గా కడుక్కోకపోవడం వల్ల హెపటైటిస్ %ూా, ఞు% వ్యాప్తి చెందుతుంది.

**రక్త మార్పిడి, అవయవ మార్పిడి:**

వ్యాధి సోకిన దాతల నుండి రక్తమార్పిడి లేదా అవయవ మార్పిడి చేయడం ద్వారా హెపటైటిస్ B, C సోకుతుంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా రక్తపరీక్షలు చేసే ప్రాంతాల్లో ఇది మరింత సులభంగా సోకుతుంది.

**సన్నిహితంగా ఉన్నా..:**

హెపటైటిస్ B, C సోకిన వారితో సన్నిహితంగా నివసించడం ప్రమాదాన్ని పెంచుతుంది. ముఖ్యంగా రేజర్లు లేదా టూత్ బ్రష్‌లు వంటి వ్యక్తిగత వస్తువుల వాడకం వల్ల ఈ ప్రమాదం ఎక్కువగా ఉ ంటుంది.

**నివారణ చర్యలు:**

హెపటైటిస్ A, B కోసం టీకాలు అందుబాటులో ఉన్నాయి. టీకాలు వేయడం అనేది ఒక ముఖ్యమైన నివారణ చర్య.

కండోమ్‌లను ఉపయోగించడం, ఎక్కువ మందితో కాకుండా ఒక్కరితోనే సంబంధం కలిగి ఉండటం హెపటైటిస్ B, C ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

వ్యక్తిగత శుభ్రత చాలా అవసరం. ఇంటి ఆహారం, శుభ్రమైన నీటిని తీసుకోవాలి.

మాదక ద్రవ్యాల వినియోగం, పచ్చబొట్లు లేదా కుట్లు కోసం సూదులు పంచుకోవడం మానుకోండి. శరీర మార్పుల కోసం శుభ్రమైన పరికరాలు ఎక్స్ పర్ట్స్ నుంచి మాత్రమే తీసుకోవాలి.

హెపటైటిస్ కోసం రెగ్యులర్ పరీక్షలు, ముఖ్యంగా అధిక ప్రమాదం ఉన్నవారికి, ముందస్తుగా గుర్తించి చికిత్స చేయవచ్చు.

హెపటైటిస్ A, E వ్యాప్తిని నివారించడానికి మంచి పారిశుద్ధ్య పద్ధతులను పాటించాలి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608